ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
www.suryaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
గురువారం 19 డిసెంబర్ 2024 , పేజీలు 06

## జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో





### అర్హులైన ప్రతి ఒక్కరికి

# పరిహారం అందజేత

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాజస్వ మండల అధికారి పరిధిలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






### ఐదు సంవత్సరాలలోపు

# పిల్లలకు పౌష్టికాహారం లోపం

### లేకుండా చూడాలి

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**లక్ష్మణ చాంద,సూర్య మేజర్ న్యూస్**

ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహారం లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండేల చూడాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. రైతు వేదికలో బుధవారం వరల్డ్ విజన్ సంస్థ ద్వారా 25 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆహార బుట్టలు పౌష్టికాహారంతో బాధపడుతున్న ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు అందించారు. సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను ఆకుకూరలను తీసుకో వాలని పిల్లల తల్లులకు సూచించారు. గత ఆరు నెలలుగా వరల్డ్ విజన్ సంస్థ ద్వారా ఆహార బుట్టలను పంపిణీ చేస్తున్నట్లు వరల్డ్ విజన్ ఇండియా నిర్మల్ ఏడిపి మేనేజర్ బ్రహ్మన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, ఏవో వసంత రావు, సిడిపిఓ నాగమణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యవతి, ప్రోగ్రాం కోఆర్డి నే టర్లు కరుణ్ కుమార్, ఫైనాన్స్ ఇంచార్జ్ అజయ్, అంబేద్కర్ వరల్డ్ విజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్ వార్డ్ నెంబర్ 44,49లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను బుధవారం జిల్లా పాలనాధికారి ఆకస్మికంగా సందర్శించి నమోదు చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలని, రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రోజు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేశారు, సర్వే సందర్భంగా యాప్ ద్వారా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించకుండా ఈ నెలాఖరు లోగా సర్వే పూర్తయ్యేలా వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రాజు, సర్వేయర్లూ, తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### పోలీస్ ఆధ్వర్యంలో

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో

# మెగా హెల్త్ క్యాంప్




- **850 మందికి వైద్య పరిక్షలు**
- **పెద్దన్నలాగా పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటారు**
- **ప్రజా శేయస్సును,సమస్యలను దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాలు**
- **ఆదివాసీలు అభివృద్ధివైపు పయణించేలా పోలీసు శాఖకృషి**
- **పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**




**మంచిర్యాల ప్రతినిధి/ వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మంచిర్యాల జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో దస్నాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆశ్రమ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 850 మంది ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని,సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం ఒక అన్న లాగా కుటుంబ పెద్దలాగా పోలీస్‌లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే కమీషనరేట్ పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామస్తులకు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని, ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా గ్రామస్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.

( మిగితా... 2లో )

సూర్య
గురువారం 19 డిసెంబర్ 2024

## పోలీస్ ఆధ్వర్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంప్

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి...

మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని,ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక పోలీసు అధికారులకు పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మీ





వద్దకు వచ్చిన అధికారులకు తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుంది అని గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం అక్కడ పాల్గొన్న ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను, యువతకు వాలీబాల్ కిట్లను పంపిణి చేశారు. మెగా వైద్య శిబిరంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది.వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్లను బృందానికి సీపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి.రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్,కోటపల్లి ఎస్ఐ రాజేందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అజిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

### ... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

సి. ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేసేదిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సి.ఎం. కప్ - 2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసేదిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలలో జిల్లా క్రీడాకారులు రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్య, ఉపాధి రంగాలలో క్రీడలకు ప్రత్యేక కోటా కేటాయించడం జరిగిందని, క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధిలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని



అన్నారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్‌బాల్, చెస్, సెవన్‌హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు, 20వ తేదీన కరాటే, జూడో, హ్యాండ్‌బాల్, ఉషూ, 21వ తేదీన హైటెక్ సిటీ క్లబ్‌లో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, హత్యపతియా, టేబుల్ టెన్నిస్ ఇతర క్రీడాంశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు చదువుతోపాటు

## క్రీడలు కూడా ముఖ్యం

### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మూడవ రోజు కొనసాగుతున్న



సీఎం కప్ పోటీలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ సీఎం కప్ పోటీలు దోహదపడతాయని తెలిపారు. అన్ని రంగాల్లో విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ తత్వం ఉండాలన్నారు.క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది తెలిపారు. క్రీడాకారులంతా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి,రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడల్లో స్థానం సంపాదించాలని ఆకాంక్షించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మూడవ రోజు జరుగుతున్న పోటీలను జిల్లా జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, పలువురు అధికారులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి గంగారెడ్డి, క్రీడాకారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**జైనూర్ డిసెంబర్ 18 మేజర్ సూర్య న్యూస్**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో టి జి టి డబ్ల్యూ యు ఆర్ జె సి జి జైనూర్ మండల్ బూసిమెట్ట గ్రామంలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస,ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్,వాట్సప్,ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు,వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీటీంలు పనిచేస్తున్నాయని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తక్షశిల ప్రిన్సిపల్,ఉపాధ్యాయ సిబ్బంది, షీ టీం సభ్యులు శ్రీలత, సప్న పాల్గొన్నారు.



## కవ్వాల్ అందాలను తిలకించిన ఏజీ పార్టీ అధికారులు

**జన్నారం, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ అందాలను ఏజీ పార్టీ అధికారులు బుధవారం సఫారీలో పర్యటించి తిలకించారు. గుండు గూడా గేట్ నెంబర్ వన్ నుంచి సఫారీలో గొండు గుడా బేస్ క్యాంపు తో పాటు బైసన్ కుంట, తదితర ప్రాంతాలను పర్యటించారు. అడవిలో తిరిగే పక్షుల వివరాలను స్థానిక అధికారులు వివరించారు.

### వనదర్శిని విద్యార్థుల సంబరాలు

వన దర్శిని కార్యక్రమంలో భాగంగా బుధవారం దండేపల్లి గుడి రేవు ఉన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు గోండుగూడ అడవిలో పర్యటించి సంబరాలు జరుపుకున్నారు. అడవి వివరాలను డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సాగరిక, తిరుపతి, లాల్ బాయ్, శ్రీనివాస్, రహీముద్దీన్ వివరించారు. అనంతరం జన్నారం మండల కేంద్రంలో సీతాకోకచిలుక గార్డెన్‌ను సైతం విద్యార్థులు సందర్శించారు. సీతాకోకచిలుక గార్డెన్‌కు సంబంధించిన వివరాలను ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు.



## ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన కాగితాలు కలిగి ఉండాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో కన్నెపల్లి, నెన్నెల్ వెళ్లి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వాహనాల యొక్క డాక్యుమెంట్స్ వెరిఫై చేయడం లేని వాటికి ఫైన్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ కలిగి ఉండి అధికారులు అడిగిన వెంటనే చూపించాలి మరియు మోటర్ బైక్ వారు హెల్మెట్లు ధరించి అతివేగంగా కాకుండా జాగ్రత్తగ నడిపించి గమ్యం చేరుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తమ వెంట సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకొని పోలీసు వారు అడిగినప్పుడల్లా చూపించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజల ఎస్సై సిహెచ్ రమేష్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## వలసదారుల హక్కులను పరిరక్షించాలి

**- సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. రాజలింగు మోతే**

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

వలసదారుల హక్కులను పరిరక్షించడం మన అందరి సామూహిక బాధ్యత అని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ ఆక్టివిటిస్ట్ అవార్డు గ్రహీత డా. రాజలింగు మోతే అన్నారు. బుధవారం అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు.. తక్కువ ఉపాధి అవకాశాలు, దారిద్ర్యం వలన వేలాదిమంది మెరుగైన జీవనోపాధి కోసం లేదా భద్రత కోసం,కొంతమంది జీవితం కోసం శరణార్థులుగా కొత్త ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. వలసదారులు వారి మేధస్సును, సాంకేతిక నైపుణ్యాలను వారు ఆశ్రయించిన ప్రాంతానికి, సమాజానికి అందిస్తారని అన్నారు. అయితే వారు వలస వెళ్లిన ప్రాంతాలలో వివక్షకు గురవుతున్నారని అన్నారు.తక్కువ వేతనాలు,నిస్సహాయ పరిస్థితులు, చట్టపరమైన రక్షణ లోపం కారణంగా వారు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని అన్నారు. వారి కష్టాలను గుర్తించి,వారిపై ఉన్న అపనమ్మకాన్ని తొలగించడానికి ప్రభుత్వాలు, సమాజం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు చాకిటి రమేష్, ఎల్బీ సదానంద ,సంపత్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్లు బకాయిలు త్వరగా చెల్లించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ధాన్యం అంశంలో బకాయి ఉన్న రైస్ మిల్లర్లు త్వరగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావాత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లతో వరి ధాన్యం సేకరణ, చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు బకాయి ఉన్న వాటిని త్వరగా చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతుందని, మిల్లర్లు ప్రభుత్వానికి చేయవలసిన చెల్లింపులు త్వరగా చేయాలని, బకాయి లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలోని రైస్ మిల్లుల నుండి 9 వేల 272 మెట్రిక్ టన్నుల ధాన్యం అందించడం జరిగిందని, జిల్లాలోని రైస్ మిల్లర్లు బకాయి ఉన్న 93 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని తెలిపారు. ఈ నెల 31 వ తేది వరకు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మిల్లర్లు బకాయిలను ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు. లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తూ, తక్కువ శాతం చెల్లింపులు చేసిన 21 రైస్ మిల్లుల యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. వరి సేకరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, సంబంధిత జిల్లా అధికారుల ద్వారా పురోగతిపై ప్రతి వారం సమీక్షించాలని, తనిఖీలలో తక్కువ శాతం లక్ష్యసాధన జరిగిన మిల్లులపై డిఫాల్టర్లుగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని తెలిపారు. షరతులు ప్రకారం ఓ.పి.ఎం.ఎస్., పి.ఎ.సి.ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ గోదాములో ఉన్న ధాన్యం ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, చెల్లింపులు వేగవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేసి జిల్లా వరి సేకరణ ప్రక్రియ శాతాన్ని పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, పవర్ సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ఆదివాసి గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ–ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి ఆదివాసి నాయకులు, సర్ మెడీలు, పటేళ్లతో జిల్లాలోని 15 మండలాలలో గల గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, రహదారులు, వంతెనల నిర్మాణాలు, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలలో చేపట్టవలసిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఆదివాసి గ్రామాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రహదారులు, వంతెనల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆ దిశగా అటవీశాఖ అనుమతుల కొరకు ప్రతిపాదనలు సమర్పించి సంబంధిత అనుమతులు పొందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సి. సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, గ్రామాలలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలల భవనాలు, ఉప కేంద్రాల నిర్మాణ పనులు, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని పాఠశాలలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గిరిజన గ్రామాలలో నెట్వర్క్ సేవలను మెరుగుపరిచేందుకు మారుమూల గ్రామాలలో మొబైల్ టవర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాల ప్రజలకు శుద్ధ జలం అందించేందుకు అధికారులు కృషి చేయాలని, అవసరం ఉన్నచోట రాయి సెంటర్ల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్యగల భూ వివాదాలను పరిష్కరించేందుకు జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోడు భూములలో సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులను గుర్తించి పోడు పట్టాలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని, గిరిజనుల వ్యవసాయ రంగ అభివృద్ధి దిశగా గిరి వికాసం పథకం క్రింద బోర్లు, విద్యుత్ కనెక్షన్లు అందించడంతోపాటు గిరిజన ప్రాంతాలలో విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్, కాస్మటిక్ చార్జీల ప్రకారం నూతన మెనూ అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆదివాసి గ్రామాలలో చారిత్రాత్మక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రాజేశ్వరి జోషి, పంచాయతీరాజ్ ఈ ఈ ప్రభాకర్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు తప్ప సరిగా హాజరు కావాలి

**భైంసా టౌన్,డిసూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–2025వ విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బిఎస్సి, ఎంపీసీ,బీకాం,కంప్యూటర్స్ విద్యార్థులు మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ సంబంధిత ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 20వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ళ బుచ్చయ్య తెలియజేశారు.కావున విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయులు

**వాంకిడి డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మండలంలోని వివిద పాఠశాలల ఉపాధ్యాయులు బుధవారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జుగూడ పాఠశాల హెచ్ఎం ధర్మబాయి, బెండార హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జగదీష్, సంతోష్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.




## వేధింపుల నివారణకు షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన

**- లైంగిక వేధింపులకు గురైతే పిర్యాదు చేయండి**

**మందమర్రి, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

మహిళలు, విద్యార్థినులు లైంగిక వేధింపులకు గురైతే పిర్యాదు చేయాలని, తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థినిలకు షీ టీం సిబ్బంది తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారక హాబ్‌లు ఆద్వర్యంలో పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఫోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, మహిళా చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ షీ టీం ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు వాటి యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టీ సేఫ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా పరిణామాలు, సైబర్ నేరాలు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళలకు పిల్లల రక్షణకు కొత్తగా పొందుపరచిన చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినిలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఏర్పాటైన షీ టీమ్స్ మహిళలు, బాల బాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందిస్తు ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. షి టీం సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఆకతాయిలు వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 కు కాల్ చేయాలని, రామగుండం షీటీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలనీ, వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ సిబ్బంది విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంచుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, ప్రిన్సిపాల్ మంజుల సిబ్బంది, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



# సి.ఎం.కప్ -2024 పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సి.ఎం. కప్ -2024 పోటీలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ గిరిజన పాఠశాల మైదానంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి ఆర్. రమాదేవితో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి వాలీబాల్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. కప్ పోటీలలో భాగంగా జరుగుతున్న జిల్లా స్థాయి పోటీలను విజయవంతం చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ స్థాయిలలో పోటీలను ముగించుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో జిల్లాలోని 15 మండలాలు, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీల జట్లు పాల్గొంటున్నాయని, ఈ పోటీలలో 17 రకాల క్రీడా అంశాలకు సంబంధించి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27 నుండి జనవరి 2, 2025 వరకు హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను మెరుగుపరచుకోవడానికి దోహదపడతాయని, క్రమశిక్షణ అలవడడంతో పాటుదేహదారుధ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని, 18 సంవత్సరాల వయసు ఉన్న గుకేష్ ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్ పోటీలలో విజేతగా నిలిచి దేశానికే గర్వకారణంగా నిలిచాడని అన్నారు. క్రీడలు స్నేహభావంతో పోటీలలో పాల్గొనాలని, ప్రత్యర్థి జట్టులోని క్రీడాకారులను గౌరవించాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడాభివృద్ధి అధికారి మీనారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, శిక్షకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

---

చిరు వ్యాపారస్తుల కొరకు

## తాత్కాలికంగా స్థలం కేటాయింపు



**బెల్లంపల్లి, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని బజార్ మార్కెట్ ఏరియాలో కాంట చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు రోడ్డు మీద విక్రయిస్తున్నటువంటి చిరు వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో వారు రోడ్డు మీదికి రావడం వలన ట్రాఫిక్ సమస్య ఎక్కువగా అవుతుందని, వారికి మార్కెట్ ఎదురుగా ఉన్నటువంటి బంకర్ స్థలంలో మార్కెట్ ఇవ్వడంజరిగిందనీ బెల్లంపల్లి మున్సిపల్ చైర్ ర్సన్ జక్కుల శ్వేత అన్నారు. రెండు రోజులలో ఎవరైతే రోడ్డు మీద అమ్ముకుంటున్నటువంటి వ్యాపారస్తులు తోపుడు బండ్లు ఎవరైతే ఉన్నారో వారు రోడ్డు మీద కాకుండా కేటాయించినటువంటి స్థలంలో అమ్ముకోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏఈ ఆశ్రిత్,ఆర్వో ప్రవీణ్, ఆర్ఐ సునీల్, మున్సిపల్ సిబ్బంది వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామ సంఘాల అభివృద్ధి సాధ్యం

### -బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ డిసెంబర్18 సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తేజాపూర్ గ్రామ (రెడ్డి)సంఘ సభ్యులు ఆడే గజేందర్ కు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.అలాగే బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి కు కూడా సన్మానించారు.(రెడ్డి) ఫంక్షన్ హాల్ పనులు అసంపూర్తిగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఆడే గజేందర్ స్పందిస్తూ వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో బి భూమారెడ్డి, వాంకిడి లింగారెడ్డి గ్రామ రెడ్డి,పి. రాజేశ్వర్ రెడ్డి, పి. పోతా రెడ్డి, సామ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు బద్దం పోతారెడ్డి సభ్యులు ఉన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఎంపిక

### - అర్హులకే ప్రథమ ప్రాధాన్యం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

**బోథ్, డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడుగుల ఆత్మగౌరవాన్ని మరింత పెంచే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టబోతుందని, దానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ సహకరించి ఇందిరమ్మ ఇంటి సర్వేకు వస్తున్న అధికారులకు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పిలుపునిచ్చారు.అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున, ఐటిడిఏ తరఫున అదనంగా మరో 2000 వరకు ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు వచ్చే అవకాశం ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదేశాల మేరకు పారదర్శకంగా సర్వే చేపడుతున్నారని, ఎస్సీ ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, మిగతా వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. సర్వేకు వస్తున్న అధికారులకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో వాజిద్, ధన్నూర్ బి పంచాయతీ కార్యదర్శి శిరీష, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---

చదువు ద్వారానే

## అభివృద్ధి సాధ్యం

### - ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి- పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా దుప్పట్లు,వాలీబాల్ కిట్లను పంపిణీ

### - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు





**జైనూర్ డిసెంబర్ 18 మేజర్ సూర్య న్యూస్**

చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలో పిల్లలను



పాఠశాలకు పంపడం ద్వారా వారి జీవితాలలో వెలుగు నింపిన వాళ్లు అవుతారని వారి భవిష్యత్తును మంచి భాటలు వేసిన వారు అవుతారని జిల్లా ఎస్పీ తెలియజేశారు. మారు మూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని సిర్పూర్ యు మండలం పవర్ గూడ గ్రామం నందు ఏర్పాటుచేసిన పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ వారి సహకారంతో ఆ గ్రామ చుట్టుపక్కల పేద ఆదివాసి మహిళలకు మరియు వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు మరియు యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటగా జిల్లా ఎస్పీ, అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్‌లకు ఆదివాసీలు వారి సాంప్రదాయాల ప్రకారం డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా గంజాయి పండించడం, సేవించడం, అమ్మడం లాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా జైనూర్, సిర్పూర్‌యు, లింగాపూర్ మూడు మండలాలలో అధికంగా గంజాయి కేసులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. యువత గంజాయికి బానిస కాకూడదని గంజాయి స్వీకరించడం ద్వారా కలిగే అనర్ధాలను పోలీసులు అనేక కార్యక్రమాలలో తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి కేసులో పట్టుబడినట్లయితే వారు కఠినమైన జైలు శిక్షలు ఎదుర్కోవడంతోపాటు భవిష్యత్తులో కూడా అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.యువత వ్యసనాల బారినబడి తమ భవిష్యత్తును కోల్పోకుండా వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు.అదేవిధంగా సంఘవిద్రోహ శక్తులకు ఎవరు సహకరించకూడదని, అలాంటి వారికి ప్రస్తుత సమాజంలో మనుగడ లేదని తెలియజేశారు. మన ఊరిలో ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశించినప్పుడు వారి పట్ల అనుమానం కలిగినట్లయితే వెంటనే 100 కి డయల్ చేసి సమాచారం తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, వారి అభివృద్ధికి పోలిస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేశారు.ఈ మధ్యకాలంలో మనం ఎక్కువ చూస్తున్నా మోసాలలో సైబర్ నేరాలు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరి చేతుల్లో ఆండ్రాయిడ్ మొబైల్ ఉంటుందని దాని ద్వారా సులభంగా హ్యాకర్లు డబ్బులు మన అకౌంట్ నుంచి మాయం చేయడం జరుగుతుందని, ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి తెలియజేసినట్లయితే వారు నష్టపోయిన సొమ్మును తిరిగి వచ్చే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు.ఇటీవల కాలంలో మనం చూస్తున్న మరణాలలో ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నట్లు గుర్తించడం జరిగిందని,ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే అధైర్య పడకుండా మానసికంగా దృఢంగా ఉండాలని , పోలీసు వారు ఎల్లవేళలా తోడుగా ఉంటారని వీలైనంతవరకు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతకుముందు కూడా పోలీసుల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇకపై కూడా ముున్ముందు అనేక నూతన సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాదాపు 4 గ్రామాల ప్రజలు పాల్గొని 300 దుప్పట్లను మరియు వాలీబాల్ కిట్లును వారికి ఉచితంగా



పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జై నూర్ సీఐ రమేష్, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, ఆదివాసీలు, పటేళ్లు, మేడిలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

సూర్య



# సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు క్రీడలు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి దినోత్సవ వేడుకలు 2024 సందర్భంగా స్థానిక సిఈఆర్ క్లబ్‌లో మహిళలకు బాల్ ఇన్ బాస్కెట్,బాంబ్ ఇన్ బ్లాస్ట్, దీపాలంకరణ పోటీలను ఘనంగా






నిర్వహించాగా స్థానిక మహిళలు ఎంతో ఉత్సాహపూరితంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి సేవ ప్రెసిడెంట్ జి స్వరూపరాణి దేవేందర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు డిసెంబర్ 23 న సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్లు తెలియ చేశారు. ఈ సందర్భంగా జి స్వరూపరాణి దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ స్వయం ఉపాధి పొందే విధంగా ఎన్నో వృత్తి శిక్షణ కోర్సులు కూడా మహిళలకు అందజేస్తుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సదావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో




పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, డివై పిఎం ఎండి ఆసిఫ్, లేడీస్ క్లబ్ మెంబర్స్, మహిళలు పాల్గొన్నారు.

## అనుమానస్థితిలో వ్యక్తి మృతి

**కడెం,డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

మంగళవారం రోజున రాత్రి సింగపూర్ గ్రామం కడం మండలానికి చెందిన మచ్చ పరమేశ్వర్ తండ్రి రాజన్న అనునతడు తన యొక్క బెడ్ రూమ్ లో మంచం పై పడుకొని మరుసటి రోజు అనగా రోజున ఉదయం తెల్లవారిని లేవకపోవడంతో అందాద 9 గంటలకు అతని కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా, అతను చనిపోయి ఉన్నాడు. మృతుడి శరీరం పై ఎలాంటి గాయాలు లేవు, ఇట్టి విషయంలో తన భర్త మరణ కారణం తెలుసుకొనుటకై తగుచర్య తీసుకోవలసిందిగా అతని భార్య మచ్చ దేవిక కడం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలల జోనల్ క్రీడా పోటీలు ప్రారంభం

### - క్రీడ పోటీలను ప్రారంభించిన మందమర్రి జిఎం, బెల్లంపల్లి ఏసిపి.

**బెల్లంపల్లి, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి సింగరేణి మైదానంలో తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలల జోనల్ క్రీడాపోటీలు అట్టహాసంగా జరిగాయి.ఈ క్రీడా పోటీల్లో మంచిర్యాల బెల్లంపల్లి, మందమర్రి, లక్సెట్టిపేట, గోదావరిఖని, కాగజ్‌నగర్ జట్టు విద్యార్థులు సుమారు వేయి మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి జీఎం దేవేందర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమంలో నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.జిఎం దేవేందర్ క్రీడా పతాకాన్ని ఎగురవేశారు మరియు బెల్లంపల్లి ఎసిపి ఎ.రవికుమార్ అన్ని బృందాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విజేతలను చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మామ్ అభినందించారు.శ్రీ చైతన్య స్కూల్ డివిజనల్ మేనేజర్ సదాశివరెడ్డి,మంచిర్యాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్,ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం రాజు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఛలో రాజ్ భవన్ ర్యాలీలో పాల్గొన్న ఖానాపూర్ ఎంఎల్ఏ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

దేశంలో ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టడంలో ప్రధాన భూమికను పోషిస్తున్న బడ ఆర్థికవేత్త అధాని ఆర్థిక అవకతవకలు, మణిపూర్ హింసాత్మక ఘటనలపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనం



వహించడం పట్ల, అధాని ను అరెస్ట్ చేయకపోవడాన్ని నిరసిస్తూ, హైదరాబాద్ లోని నెక్లెక్స్ రోడ్డు నుండి రాజ్ భవన్ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ ర్యాలీలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ భవన్ వద్ద చేపట్టిన నిరసనలో రోడ్డుపై బైఠాయించారు.ఆదానిను అరెస్ట్ చేయాలనీ,మణిపూర్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఇందులో మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాసాయిపేట బీజేపీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**కడెం,డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం మాసాయిపేట గ్రామ బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఇందులో మాసాయిపేట గ్రామానికి చెందిన బుర్ర సాయికుమార్ గౌడ్ బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అదే విధంగా మాసం మహేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ఇందులో బిజెపి మండల అధ్యక్షులు కాషావెని శ్రీనివాస్ , ఎన్నికల అధికారి జక్కుల సత్తయ్య, సభ్యత్వ నమోదు కన్వీనర్ శ్రీరామ్, మండల నాయకులు బుర్ర రమేష్ గౌడ్, తలారి రాజేందర్, కృష్ణ, తిరుమలయ్య తో పాటుగా గ్రామ మరియు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## సీఆర్టీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### -జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జాదవ్

**నేరడిగొండ డిసెంబర్18 సూర్య మేజర్ న్యూస్ :**

సీఆర్టీలు సమ్మె బాట పట్టడంతో ప్రభుత్వ గిరిజన ఎస్సి బిసి వెల్ఫేర్ పాఠశాలలు మూతపడుతున్న కారణంగా సీఆర్టిల సమస్యలపై ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలు మూతపడకుండా చూడాలని,లేని యెడల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని గిరిజన లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాధవ్,బోథ్ నియోజకవర్గ లైవ్ ఇంచార్జి బాణోత్ వసంత్ రావులు అన్నారు.



బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జిల్లా లైవ్ అధ్యక్షులు మాట్లాడుతూ (ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ స్కూల్స్),ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలతో పాటు పలు విద్యా సంస్థలు సీఆర్‌టీ ఉపాధ్యాయుల సమ్మె కారణంగా పాఠశాలలు మూతపడతున్నాయని అన్నారు. సమ్మెకు కారణమైన ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని,సీఆర్‌టీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి,ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించి,ఉద్యోగ భద్రత, ఉపాధ్యాయుల సేవలను క్రమబద్ధీకరించాలని,ప్రతి నెల మొదటి తేదీన జీతాలు అందించాలని,మహిళా ఉద్యోగులకు180 రోజుల ప్రసూతి సెలవులు అందించాలని,సీఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,సమ్మెతో జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు మూతపడి విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతుందని,ఈ పరిస్థితి పట్ల సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన లైవ్ మండల అధ్యక్షుడు రాథోడ్ సందీప్ జిల్లా ఇంచార్జి రాథోడ్ ఫాందు లైవ్ బాణోత్ వసంత్ రావు బోథ్ ఇంచార్జి తదితరులు ఉన్నారు.

## యాసంగి పంటకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకుంటాం

**జన్నారం, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెలలో కడం నీటిని విడుదల చేస్తే రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని జనవరి నెలలో యాసంగి పంటకు నీటిని కచ్చితంగా విడుదల చేసి రైతులను ఆదుకుంటామని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మండల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు ఎలాంటి అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని వీరు రైతుల శ్రేయస్సు కోసం మాట్లాడుతున్నారా లేక నష్టపోవడానికి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేవలం ఉనికి కోసమే కడం ప్రాజెక్టు అధికారులకు నీరు విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడాన్ని బట్టి చూసి వారి అసలు రంగు అర్థం కావడం లేదన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నెల రోజుల క్రితమే సంబంధిత అధికారులతో నీటి విడుదలపై మాట్లాడడం జరిగిందని, దీన్ని రాజకీయం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు ఆటలాడుతున్నారని అన్నారు. కడెం ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం 9 కోట్ల యాభై లక్షల రూపాయలు మంజూరి చేయించి పనులు పూర్తి చేయడం జరిగిందని, ఈ విషయం ఆరోపణలు చేసే నాయకులకు చెంపపెట్టు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మండల నాయకులు మచ్చ శంకరయ్య, సయ్యద్ ఇసాక్, సయ్యద్ ఫసియుల్లా, దుర్గం లక్ష్మీనారాయణ, కంప సుధీర్, గంగన్న యాదవ్, సుధాకర్ నాయక్, దుర్గం గంగాధర్, నాయని రాయమల్లుగౌడ్, లక్ష్మి, లావణ్య, తదితరులున్నారు.



సూర్య


# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సర్వే

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీ పరిదిలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఎంపిక సర్వే నిర్వహించారు. బుధవారం గ్రామంలో చేపట్టిన లబ్ధిదారుల ఎంపికలో ఫీల్డ్ అసిస్టెంట్ శెట్టి సత్యనారాయణ ఆద్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టి ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక యాప్ లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేశారు. వీరితో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గందె రామ్ చందర్, ఒడ్నాల కొమురయ్య, కామెర బాలయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రత్యేక యాప్ ద్వారా జరుగుతుందని, ఎంపికలో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి వసతి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. దశలవారీగా సొమ్ము విడుదల అవుతుందని, ఇందిరమ్మ ఇళ్లకు పునాదులు నిర్మించిన అనంతరం లక్ష రూపాయలు, గోడలు నిర్మించిన అనంతరం లక్షా యాభై వేలు, పైకప్పు నిర్మించిన అనంతరం లక్షన్నర చేల్లిస్తుందని, ఇంటి నిర్మాణం పూర్తి అయ్యాక మిగతా మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, ఈ సొమ్మును బ్యాంకు ఖాతాకు ఆన్ లైన్ లో నేరుగా తమ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. తొలి దశలో సొంత జాగా ఉన్నవారికే ఇళ్లను మంజూరు అవుతాయని తెలిపారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణానికి తగ్గకుండా ఇళ్లను నిర్మించుకోవాల్సి ఉంటుందని, ఈ ఇళ్లకు ప్రత్యేక డిజైన్ అంటూ ఏమీ లేదని, లబ్ధిదారులకు ఉన్న స్థలం ఆధారంగా వారికి కావాల్సిన ఆకృతిలో నిర్మించుకోవచ్చని, వంటగది, మరుగుదొడ్డి కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. తదుపరి విడతలో భూమి లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థలంతో పాటు నిధులను కూడ చెలిస్తుందని వారు తెలిపారు.



## ఎస్సైను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ నాథ్

**ముధోల్,సూర్య మేజర్ న్యూస్:** ముధోల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవలే ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ ను భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్ బిడ్ తాండ గ్రామస్తులు రేఖాజీ,జాదవ్ అర్జున్,ధర్మ,నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నిండు సభలో అంబేద్కర్‌ను అవమానిస్తారా..?
### -భారత ప్రజలకు భే షరతుగా క్షమాపణలు చెప్పాలి

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్ :** కేంద్ర హోమ్ మంత్రి నిండు సభలో భారత రత్న, రాజ్యాంగ రచయిత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించి నందుకు భారత ప్రజలకు భే షరతుగా క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ను విమర్శించినోళ్లంతా కాలాగర్భంలో కలిసి పోయారని, అంబేద్కర్ పేరు మాత్రం చరిత్రలో చిర స్థాయిగా నిలిచి పోతుందన్నారు. బీజేపీ నిరంతరం రాజ్యాంగంపై దాడిచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ హక్కులను హరిస్తుందన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. బీజేపీ ఇప్పటికైనా తమ అగ్రకుల బుద్ది మార్చుకోకపోతే ప్రజలు తగిన బుద్ది చెపుతారన్నారు. రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చి రాజ్యాంగంపై దాడి చేసి మనువాదాన్ని పునః ప్రతిష్ట చేయాలని చూడడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా బీజేపీ, అమిత్ షా బుద్ధి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మేకల బానేష్, కల్లేపల్లి విక్రమ్, పులి సునీల్, అల్లంపల్లి రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వృధా కాకుండా అరికట్టాలి

**సోన్, డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారులు విద్యుత్తును వృధా చేయకుండా అరికట్టాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం సిజిఆర్ఎఫ్ ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. బుధవారం సోన్ ఐబీ ఏఈ సెక్షన్ కార్యాలయం నందు వినియోగదారులకు పలుసూచనలు అందించారు. వీరు మాట్లాడుతూ వ్యవసాయ రైతులు ఏదేని సమస్యలు ఉన్నట్లయితే సబ్ డివిజనల్ పరిధిలో పరిష్కరించుకోవాలని, ప్రతివారం నిర్వహిస్తున్న ప్రజావాణి ద్వారా కూడా సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. సమస్యల పరిష్కారంలో మా సిబ్బంది ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ వృధాను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి నాగరాజు, అనిల్ కుమార్ విద్యుత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ పార్టీ నాయకులు

**బోథ్, డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలనికి బదిలీ పై వచ్చిన నూతన సీఐ వెంకటేశ్వర్లుని బోథ్ కాంగ్రెస్ ,బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది. సీఐ తో మాట్లాడుతూ స్థానిక సమస్యలపై చర్చించి మాదక ద్రవ్యాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం మాదక దృవ్యాల వాడకం ను ఉక్కుపాదంతో అణచివేసి యువతను సరైన మార్గంలో నడిపించేందు కు ప్రతి ఒక్కరు నడుంబింగించాలని పేర్కొన్నారు.




### యాసంగి పంటకు
## నీటిని విడుదల చేయాలి

**కడెం,డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం ప్రాజెక్టు నుండి యాసంగి పంటల సాగు కొరకు ఆయకట్టు రైతులకు నీటి విడుదలపై అధికారులు, ప్రభుత్వం స్పష్టతనివ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం రోజున కడెం మండల కేంద్రంలో ఆయకట్టు రైతులతో కలిసి కడెం ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసంగి పంటల సాగులో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. ప్రభుత్వం నీటి విడుదలపై ఆయకట్టు రైతంగానికి స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడెం, ఖానాపూర్, దస్తురాబాద్,జన్నారం మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## పత్తిరైతుకు తేమ శాతంలో సడలింపు ఇవ్వాలి

**బోథ్, డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

పత్తిరైతుకు తేమ శాతంలో సడలింపు ఇవ్వాలి తుల శ్రీనివాస్ అన్నారు. బోథ్ మండలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక మంచు వల్ల తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. తేమ శాతం 15 నుండి 20% వరకు సడలింపు ఇవ్వాలని సీసీఐ అధికారులను కోరారు.రైతులతో మాట్లాడుతూ పత్తి అమ్మకలలో ఎమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసకురావాలని సూచించారు.



### పత్తి రైతు పంట దగ్ధం..

బోథ్ మండలంలోని పిప్పల్దరీ గ్రామానికి చెందిన కమలాకర్ కి చెందిన కొట్టంలో నిల్వ ఉంచిన పత్తి,వ్యవసాయ పరికరాలు షార్ట్ సర్క్యూట్ తో కలిపోయిన విషయం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలుసుకొని ఎమ్మార్వో సుభాష్ చంద్ర ,ఏఈఓ రామ్ తొ కలిన పత్తి పంచనామా చేసి ,పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టా పరిహారాన్ని రైతుకు ఇవ్వాలని అధికారులను కోరారు.



## బెల్లంపల్లిలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

**బెల్లంపల్లి, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి కన్నాల బస్తీలో ఏలూరి రవి అనే వ్యక్తి ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న గడికొప్పుల భీమయ్య, ఎంఏ నబి, ఆరేపల్లి పోశం, దాగం చరణ్ అను నలుగురు జూదరులను, మరియు నిర్వాహకుడు రవి ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 10,610 రూపాయల నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.



## రాష్ట్ర స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సిద్దులకుంట పాఠశాల విద్యార్థిని ఎంపిక

**సోన్,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ బయో సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో సోన్ మండలం సిద్దులకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని ఎం.సంపద ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానం పొంది,త్వరలో హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బయో సైన్స్ 2024 టాలెంట్ టెస్ట్ కి ఎంపిక అయింది. ఈ సందర్భంగా విద్యార్థినినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి,గైడ్ టీచర్ నరేందర్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

